నమస్తే తెలంగాణ

హనుమకొండ

5 | వరంగల్, శుక్రవారం 18 ఏప్రిల్ 2025 | HANUMAKONDA




సభాస్థలిలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ పోచంపల్లి, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది, చల్లా, నాయకులు

# చక చకా ఏర్పాట్లు

- యుద్ధ ప్రాతిపదికన రజతోత్సవ పనులు
- రేయింబవళ్లు పనిచేస్తున్న సభ ఇన్‌చార్జిలు
- 20 పడకలతో తాత్కాలిక ఆస్పత్రికి చర్యలు
- అందుబాటులో ఉండనున్న నాలుగు అంబులెన్స్‌లు

ఎల్కతుర్తి, ఏప్రిల్ 17 : బీఆర్‌ఎస్ పార్టీ 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న బహిరంగ సభ ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయి. గడువు సమీపిస్తుండడంతో సభ ఇన్‌చార్జిలుగా వ్యవహరిస్తున్న నేతలు రేయింబవళ్లు అక్కడే ఉండి తమకు అప్పగించిన పనులు పూర్తి చేస్తున్నారు. సిద్దిపేట-వరంగల్-కరీంనగర్ రూట్లలో వచ్చే వాహనాల కోసం ఇప్పటికే పార్కింగ్ స్థలాలను గుర్తించారు. సభకు వచ్చే చిన్న చిన్న రూట్లలో సైతం తాత్కాలిక రోడ్లను వేస్తున్నారు. సిద్దిపేట రూట్‌కు ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, కరీంనగర్ రూట్‌కు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, వరంగల్ రూట్‌కు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతలు తీసుకొని పనిచేస్తుండగా, వీరితో పాటు మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీశ్‌కుమార్, దాస్యం వినయ్‌భాస్కర్, బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు నిత్యం అందుబాటులో ఉంటూ వాహనాల పార్కింగ్, సభ ఏర్పాట్లు, మంచినీళ్ల బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు తదితర వసతులపై సమీక్ష చేస్తున్నారు. మైదానం సుందరీకరణ ఇన్‌చార్జిలుగా బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, నాగుర్ల వెంకన్న వ్యవహరిస్తున్నారు.

సభకు వచ్చే మూడు ప్రధాన రూట్లలోనే కాకుండా వ్యవసాయ భూముల నుంచి సైతం తాత్కాలిక రోడ్లను నిర్మిస్తున్నారు. సభకు వచ్చే ప్రజల కోసం ఇప్పటికే 10 లక్షల వాటర్ బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు ఆర్డర్ ఇవ్వగా, అవసరమైతే మరో 5 లక్షల వరకు తెప్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు నిర్వాహకులు చెప్తున్నారు. అలాగే సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే చికిత్స అందించేందుకు నాలుగు అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచనున్నారు. ఆయా రూట్లల్లో మెడికల్ క్యాంపులను సైతం నిర్వహించనున్నారు. అత్యవసర చికిత్స అందించేందుకు స్థానికంగా ఉన్న ఫంక్షన్‌హాల్‌లో తాత్కాలికంగా 20 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. బీఆర్‌ఎస్ జెండాలను రోడ్ల వెంట అమ్ముతుండడంతో అభిమానులు ఉత్సాహంగా వాటిని కొనుగోలు చేస్తున్నారు. ఏదేమైనా బీఆర్‌ఎస్ రజతోత్సవ సభతో ఎల్కతుర్తి గులాబీమయంగా మారుతున్నది.



సిద్దిపేట రూట్‌లో పార్కింగ్ స్థలాలను దగ్గరుండి ఏర్పాటు చేస్తున్న ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెలల్యే వొడితెల సతీశ్‌కుమార్



జఫర్‌గఢ్: బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పక్కన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

- బీఆర్‌ఎస్‌కు అండగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం
- సన్నాహక సమావేశాల్లో జనగామ ఎమ్మెల్యే పల్లా
- రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలని పిలుపు
- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య
- గులాబీ పార్టీలో చేరిన కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు

# బరాజ్‌లు కట్టించింది కేసీఆరే..

స్టేషన్ ఘన్‌పూర్/జఫర్‌గఢ్, ఏప్రిల్ 17 : కాళేశ్వరం, సమ్మక్క-సారక్క బరాజ్‌తో పాటు అన్ని రిజర్వాయర్లు కట్టించింది కేసీఆరే అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల నియోజకవర్గాలకు దీటుగా కేసీఆర్‌కు, బీఆర్‌ఎస్ పార్టీకి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం అండగా నిలిచిందన్నారు. గురువారం స్టేషన్ ఘన్‌పూర్, జఫర్‌గఢ్‌లో నిర్వహించిన పార్టీ రజతోత్సవ సభ సన్నాహక సమావేశాల్లో మాజీ ఎమ్మెల్యే రాజయ్యతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. రజతోత్సవ మహాసభకు ఉమ్మడి వరంగల్ జిల్లా కంటే అధిక సంఖ్యలో హాజరవుతామని హామీ ఇచ్చిన కార్యకర్తలు మాట మీద నిలబడతారని అన్నారు. శ్రేణులకు అండగా ఉండి కాపాడుకుంటామన్నారు. కడియం శ్రీహరి నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చింది మాట్లాడడం సరికాదని, ప్రతీది రికార్డు ఉంటుందన్నారు. కాంగ్రెస్ సర్కారు 34 రోజులు మోటర్లు ఆన్ చేయకుండా రైతులకు సాగునీరు అందించకపోవడంతో 30 శాతం పంటలు ఎండిపోయాయని, రైతుల సమస్యలపై బీఆర్‌ఎస్ ధర్నా చేపడితేనే అప్పుడు సాగునీరు అందించారని పేర్కొన్నారు. 2014 నుంచి 2023 వరకు ఈ నియోజకవర్గంలో కడియం చేసిన అభివృద్ధిపై ఒక్క శిలాఫలకం చూపిస్తే ము క్కు నేలకు రాస్తానని పల్లా సవాల్ విసిరారు. నీ ఆంధ్రా అల్లుడు, బినామీ పేర్లతో ఉన్న భూముల వివరాలను బయటపెడతానన్నారు. దేవునూరు లో 50 ఎకరాలు, ముప్పారంలో 25 ఎకరాల్లో రెం డు నెలల క్రితం బినామీలతో సాగు చేసిన వివరాలు, రఘునాథపల్లి మండలం మేకలగట్టు గ్రామంలో బినామీ భూములు, జఫర్‌గఢ్ మండలంలో కొత్తగా కట్టే స్కూల్ వద్ద కబ్జాకు యత్నిస్తున్న విషయాలను ఆధారాలతో చూపిస్తానన్నారు. కారు గుర్తుపై గెలిచిన కడియం శ్రీహరి తన ఎమ్మె ల్యే పదవికి రాజీనామా చేయాలని రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. వయస్సు పైబడిన కొద్దీ శ్రీహరి తనను, రాజయ్యను సంస్కారం మరిచి నీచ పదాలను వాడుతున్నాడని, మార్చుకోవాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధి తన హయాంలోనే జరిగిందని అన్నారు. చలో ఎల్కతుర్తి మహాసభ వాల్ పోస్టర్‌ను పల్లా, రాజయ్య ఆవిష్కరించారు. అనంతరం జఫర్‌గఢ్ మండలంలోని ఆయా గ్రామాల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీకి చెందిన 15 మంది కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, జఫర్‌గఢ్ మండల ఇన్‌చార్జి పసునూరి మహేందర్, మాజీ జడ్పీటీసీ మారపాక రవి, ఆకుల కుమార్, ఇనుగాల నర్సింహారెడ్డి, చల్లా చందర్‌రెడ్డి, అక్కనపల్లి బాలరాజు, కనకం గణేశ్, లకావత్ చిరంజీవి, తాటికొండ సురేశ్‌కుమార్, పొన్న రంజిత్, కుంభం కుమార్, అనుమాల మల్లేశం, బంగ్లా శ్రీను, మారపాక రవి, జయపాల్‌రెడ్డి, శంకర్, బుచ్చయ్య, సోమిరెడ్డి, కవిత, రాధిక, ఆయా గ్రామాల క్లస్టర్ ఇన్‌చార్జులు పాల్గొన్నారు.






కొత్తపేట గ్రామంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

# బీఆర్‌ఎస్ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి

- ఎల్కతుర్తి సభను విజయవంతం చేయాలి
- కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి
- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

బయ్యారం, ఏప్రిల్ 17 : బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేసి రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పిలుపునిచ్చారు. మండలంలోని కొత్తపేట గ్రామంలో గురువారం విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. తొలి ముఖ్యమంత్రి కేసీఆరే తెలంగాణకు రక్ష అని అన్నారు. ఆయన కొట్లాడి సాధించిన రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నాయని తెలిపారు. కేసీఆర్ ఉన్నంత వరకు వారి ఆటలు సాగవని అన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కనీవినీ ఎరుగని రీతిలో తెలంగాణను అభివృద్ధి చేసి దేశంలో అగ్రభాగాన నిలిపిందని అన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో జీవించారని తెలిపారు. నేడు అన్ని వర్గాల వారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కారు ప్రజలను మోసం చేసిందని పేర్కొన్నారు. స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా పుట్టిన బీఆర్‌ఎస్ 25 ఏండ్లలో అడుగు పెడుతున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్‌లో సభ జరుపుకుంటుందని, దీనికి రాష్ట్రవ్యాప్తంగా పది లక్షల మంది వస్తారని, ఇల్లందు నియోజకవర్గంలోని ప్రతి మండలం నుంచి వెయ్యి మంది కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రజలు సభకు ఉప్పెనగా వచ్చి తెలంగాణ రక్షణకు అహర్నిశలు పాటుపడుతున్న కేసీఆర్‌కు మరింత బలం చేకూర్చాలన్నారు. మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు సారథ్యంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు వేలాదిగా వచ్చి సభను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు, జిల్లా నాయకులు శ్రీకాంత్‌నాయక్, జర్పల శ్రీను, రాజేశ్, బావుసింగ్, శోభన్ పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన బీఆర్‌ఎస్

- రజతోత్సవ బహిరంగ సభకు తరలుదాం
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- టేకుమట్లలో బైక్ ర్యాలీ, సన్నాహక సమావేశం

టేకుమట్ల, ఏప్రిల్17 : రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపిన బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలివెళ్దామని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. సభను విజయవంతం చేసేందుకు 200 మంది కార్యకర్తలతో కలిసి గురువారం మండలంలోని రామకృష్ణాపూర్(టీ) నుంచి వెంకట్రావ్‌పల్లి వరకు బైక్ ర్యాలీ తీశారు. అనంతరం వెంకట్రావ్‌పల్లి, బూర్నపల్లి, ద్వారకాపేట, రామకృష్ణాపూర్ (వీ), వెలిశాల, గర్మిళ్లపల్లి, రాఘవాపూర్, పంగిడిపల్లి, పెద్దంపల్లి, ఆశిరెడ్డిపల్లి, టేకుమట్ల, రామకృష్ణాపూర్(టీ), అంకుశాపూర్, సోమనపల్లి, సుబ్బక్కపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం కదా అని పరిపాలన అర్థం చేసుకుని అభివృద్ధి చేస్తరేమో అని ఇన్ని రోజులు కేసీఆర్ మౌనంగా ఉన్నారని అన్నారు. రెండేళ్లు దగ్గరకు వస్తున్నా హామీలు మరిచి అభి వృద్ధిని ఆగం చేస్తున్న రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలను 27న జరిగే సభలో కేసీఆర్ ఎండగడుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, బందెల నరేశ్, కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణాగౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, కొలిపాక రాజయ్య, పోతనవేని ఐలయ్య, పింగిళి వెంకటేశ్వర్‌రెడ్డి, రఘు, దొడ్ల కోటి, నల్లబెల్లి రవీందర్, ఉద్దమారి మహేశ్, నేరెళ్ల శ్రీనివాస్, సునీల్, శంకర్, కుమార్, అక్రమ్, దేవేందర్, రాజు, రాకేశ్, అన్నయ్య, మొండయ్య, రమేశ్, రవి, అఫ్జల్, సమ్మయ్య, చేరాలు తదితరులు పాల్గొన్నారు.



బైక్ ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

# కొంగరకలాన్‌ను మించి సభ

- చరిత్రలో నిలిచిపోయేలా ఉంటది
- కేసీఆర్ నాయకత్వమే ప్రజలు కోరుకుంటున్నరు
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ఎల్కతుర్తి, ఏప్రిల్ 17 : బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే భారీ బహిరంగ సభ గతంలో వరంగల్, కొంగరకలాన్‌లో జరిగిన సభలకు మించి చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను గురువారం హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. సభా వేదిక, తదితర ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ రజతోత్సవ సభకు వచ్చేందుకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు ఉత్సాహంగా ఉన్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అవలంబిస్తున్న విధానాల వల్ల ప్రజలంతా విసుగు చెందారని, అందుకే మళ్లీ కేసీఆర్ నాయకత్వం కావాలని బలంగా కోరుకుంటున్నారని వెల్లడించారు. పార్టీ అవతరించిన తర్వాత నిర్వహించే అతిపెద్ద సభల్లో ఎల్కతుర్తిదే అతిపెద్దదని, గతంలో ఎన్నడూ లేనంత గా ప్రధాన వేదికను తయారు చేయడం ఇందుకు నిదర్శనమని చెప్పారు. సుమారు 1500 ఎకరాల్లో నిర్వహించే సభకు సిద్దిపేట-వరంగల్-కరీంనగర్ ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ స్థలాల ఏర్పాటు చాలా బాగుందని చెప్పారు. లక్షలాదిగా వచ్చే సభలో కేసీఆర్ అందరికి కనపడేలా ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వరంగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం, మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్, సొసైటీ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, నాయకులు తంగెడ మహేందర్, గొల్లె మహేందర్, తంగెడ నగేశ్, కడారి రాజు, కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, హింగె శివాజీ, జూపాక జడ్సన్, సాతూరి శంకర్, మదార్, మదన్‌మోహన్‌రావు, వేముల శ్రీనివాస్, రాజేశ్వర్‌రావు, శ్రీకాంత్‌యా దవ్, చిట్టిగౌడ్, కోరె రాజు కుమార్, ఉట్కూరి కార్తీక్, సాంబరాజు, రమేశ్, తక్కళ్లపల్లి వినయ్, దిలీప్‌రావు, బొంకూరి కార్తీక్, అనిల్, మురళి పాల్గొన్నారు.



సభా స్థలాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

## సభకు అందుబాటులో పార్కింగ్ స్థలాలు

సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా సభా స్థలానికి దగ్గరలోనే పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశాం. వరంగల్-కరీంనగర్-సిద్దిపేట ప్రధాన రూట్లలో పార్కింగ్ స్థలాలను గుర్తించాం. వాహనాల రాకపోకలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే 10 లక్షల వరకు మంచినీటి బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లకు ఆర్డర్ ఇచ్చాం. అవసరం అనుకుంటే మరిన్ని అందుబాటులో ఉంచుతాం. పార్టీ అధినేత కేసీఆర్ సూచనల మేరకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

–వొడితెల సతీశ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

# ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపాలి

- ఎల్కతుర్తి సభకు 10 వేల మందిని తరలించాలి
- డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్
- 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరిక

మరిపెడ, ఏప్రిల్17: ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పిలుపునిచ్చారు. చిన్నగూడురు, మరిపెడ మండలాలకు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం గురువారం మరిపెడలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా రెడ్యానాయక్ పాల్గొని మాట్లాడారు. ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్‌ఎస్ సిల్వర్ జూబ్లీ సభను పదిలక్షల మందితో ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ రెండు మండలాల నుంచి 10 వేల మంది హాజరు కావాలని కోరారు. నాయకులు గ్రామాల్లో పర్యటించి సభ ప్రాముఖ్యతను కార్యకర్తలకు తెలియజేస్తూ వారిలో ఉత్తేజాన్ని నింపాలని సూచించారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చి నా బీఆర్‌ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలు నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని వీరారం రెవెన్యూ పరిధిలోని వెంకట్‌నాయక్ తండా, బోత్తల తండాకు చెందిన సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రెడ్యానాయక్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు రామడుగు అచ్యుత్ రావు, గుగులోత్ వెంకన్న, రాంసింగ్, తాళ్లపల్లి శ్రీనివాస్, గాదె అశోక్ రెడ్డి, మాణిక్యం, రాంబాబు, రవీందర్, చెన్నారెడ్డి, ఉప్పుల నాగేశ్వర్‌రావు, కోఅప్షన్ మాజీ మెంబర్ అయూబ్ పాషా, లతీఫ్, కాలూనాయక్, బాలాజీ, ఉపేందర్, పిట్టల ధనంజయ్, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



హాజరైన బీఆర్‌ఎస్ శ్రేణులు



నర్సింహులపేట కొనుగోలు కేంద్రం వద్ద కాంటాలు కాకపోవడంతో ఆరబెట్టిన ధాన్యం



కమలాపూర్ : ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో దళారులకు అమ్ముకుంటున్న రైతులు

# వైద్యుల నిర్లక్ష్యంతో గర్భస్థ శిశువు మృతి

- పాలకుర్తి సీహెచ్‌సీలో డీఎంహెచ్‌వో విచారణ
- గైనకాలజిస్ట్ సస్పెన్షన్.. సూపరింటెండెంట్‌పై చర్యలకు సిఫారసు
- డ్యూటీ డాక్టర్, ఇద్దరు స్టాఫ్ నర్స్‌లకు మెమో
- విధులకు గైర్హాజరవుతున్న మరో వైద్యుడి తొలగింపు
- బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి, ఏప్రిల్ 17 : జనగామ జిల్లా పాలకుర్తి ప్రభుత్వ దవాఖాన (సీహెచ్‌సీ) వైద్యుల నిర్లక్ష్యంతో బుధవారం సాయంత్రం గర్భస్థ శిశువు మృతి చెందింది. కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారి ఏ మల్లికార్జున్‌రావు గురువారం విచారణ చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వైద్య సిబ్బంది నుంచి వివరాలు సేకరించారు. బాధిత కుటుంబ సభ్యుల నుంచి ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధ్యులైన వైద్య సిబ్బంది, డాక్టర్లపై చర్యల కోసం కలెక్టర్‌కు నివేదిక అందజేయగా, గైనకాలజిస్టు డాక్టర్ అపర్ణను కలెక్టర్ సస్పెండ్ చేసినట్లు డీఎంహెచ్‌వో తెలిపారు. అలాగే, విధులకు గైర్హాజరవుతున్న సూపరింటెండెంట్ పరమేశ్వరి సస్పెన్షన్ కోసం వైద్య విధాన పరిషత్ కమిషనర్‌కు సిఫారుసు చేశారని పేర్కొన్నారు. వీరితో పాటు ప్రసవం సమయంలో విధుల్లో ఉన్న డూటీ డాక్టర్ స్వప్నతో పాటు గర్భిణి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన స్టాఫ్ నర్స్ నీల, ఏఎన్‌ఎం కే కృష్ణవేణికి మెమోలు జారీ చేసినట్లు తెలిపారు. విధులకు హాజరు కాని డాక్టర్ భరత్‌ను విధుల్లో నుంచి తొలగించినట్లు డీఎంహెచ్‌వో వివరించారు. కాగా, బుధవారం రాత్రి ఆస్పత్రి ఎదుట బీఆర్‌ఎస్‌తోపాటు పలు పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. పసికందు తండ్రి యాట భిక్షపతి ఫిర్యాదు మేరకు బాధ్యులైన డాక్టర్లపై పోలీసులు కేసు నమోదు చేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో రవీందర్, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, ఎస్సై దూలం పవన్‌కుమార్ హామీతో సమస్య సద్దుమణిగింది. పసికందు మృతదేహాన్ని జనగామ తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. కాగా, గురువారం మండలంలోని లక్ష్మీనారాయణపురంలో పసికందు మృతదేహాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సందర్శించి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానలో వైద్యుల నిర్లక్ష్యంతో గర్భస్థ శిశువు మృతి చెందడం బాధాకరమన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడే ప్రభుత్వ దవాఖానను 50 పడకలకు అప్‌గ్రేడ్ చేసి నిధులు మంజూరు చేశానన్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు డాక్టర్లను నియమించకపోవడంపై మండిపడ్డారు. పసికందు మృతి ప్రభుత్వ హత్యగా భావించాలన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, తాజా మాజీ ఎంపీపీ నల్లానాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, బొడిగే ప్రదీప్, శ్రీకాంత్ ఉన్నారు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి ఫోన్‌లో పరామర్శించారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు



విచారణ జరుపుతున్న డీఎంహెచ్‌వో మల్లికార్జున్‌రావు

# గింజ ఎత్తలె.. కాంటా వేయలె

- కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం
- వారం దాటినా రైస్‌మిల్లుల కేటాయింపుల్లేవ్
- అకాల వర్షానికి ఆగమవుతున్న రైతులు

## వడ్లు తెచ్చి పది రోజులైతాంది



కొనుగోలు కేంద్రానికి వడ్లు తెచ్చి పదిరోజులైతాంది. ఎప్పుడు వాన వస్తదోనని భయపడుతున్న. నింపుదామంటే సంచులు లేవంటున్నరు. రైస్‌మిల్లులు కేటాయించలేదంటున్నరు. కొనుగోలు కేంద్రాల వద్దనే పడిగాపులు కాస్తున్న.

– కొండం శ్రీనివాస్‌రెడ్డి, రైతు, గూడూరు

## తిప్పలు పడుతానం



ధర ఎక్కువ వస్తుందని కొనుగోలు కేంద్రానికి వడ్లు తెచ్చిన. రాత్రి వర్షం వచ్చి వడ్లు తడిసినయ్. మళ్ల ఎండ పెట్టాలంటే కూలీలు దొరకడం లేదు. కాంటాలు తొందరగా పెడితే తిప్పలు తప్పుతయి.

– పీ విజయలక్ష్మి, రైతు, నర్సింహులపేట

కమలాపూర్/నర్సింహులపేట, ఏప్రిల్ 16: ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వారం రోజులు దాటినా గింజ ఎత్తలె.. కాంటా వేయలె. అసలు రైస్‌మిల్లుల కేటాయింపులే జరగలే. పది రోజులుగా కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు పడిగాపులు కాస్తూ అకాల వర్షానికి ఆగమవుతున్నారు. కమలాపూర్ మండలంలోని కమలాపూర్, గూడూరు, ఉప్పల్, మర్రిపెల్లిగూడెం, కన్నూరు, భీంపల్లి, దేశరాజ్‌పల్లి, ఉప్పలపల్లి, వంగపల్లి, గుండేడు, శంభునిపల్లి తదితర గ్రామాల్లో ఈనెల 11న అధికారులు, నర్సింహులపేట మండలంలో 4, దంతాలపల్లిలో 10 కొనుగోలు కేంద్రాలను 14న ఎమ్మెల్యే రామచంద్రూనాయక్ ప్రారంభించారు. కేంద్రాల్లో ధాన్యం పోసుకుని ఎప్పుడు కొనుగోలు చేస్తారని రైతులు ఎదురుచూస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. అకాల వర్షాలతో వడ్ల రాశులను కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. ప్రతిరోజూ వడ్లు ఆరబెట్టడం, కుప్ప చేయడం ఇబ్బందికరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో కేంద్రానికి ఐదు వేల గన్నీ సంచులు మాత్రమే రావడంతో బార్‌దాన్ సరిపోదని సెంటర్ నిర్వాహకులు ఇబ్బంది పడుతున్నారు. వారం రోజులు దాటినా ఇప్పటి వరకు రైస్ మిల్లుల కేటాయింపు జరగకపోవడంతో ఎక్కడి కుప్పలు అక్కడే దర్శనమిస్తున్నా యి. రైస్‌మిల్లుల కేటాయింపు చేస్తారని రైతులు గన్నీ సంచుల్లో ధాన్యం నింపుకుని కుప్ప వేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనే పరిస్థితి లేదని అగ్గువ సగ్గువకు దళారులకు అమ్ముకుంటున్నారు.